

**ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి**


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు : 10


# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

## బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 30 ,( ప్రజాజ్యోతి ).

జిల్లాలో పంట నష్టపోయిన రైతుల ందరికీ నష్టపరిహారం చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వ రదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రై తులు వ్యవసాయ శాఖ అధికా రులతో మాట్లాడుతూ...మిగతా 2లో

# ప్రత్యేక పూజలు చేసిన కలెక్టర్



ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 30, (ప్రజా జ్యోతి)

గణేశ్ నవరాత్రులు సందర్భం గా జిల్లా కేంద్రంలోని కుమార్ జనతా గణేష్ మండల్, రిమ్స్ పక్కన గణేష్ ఆలయంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. జిల్లా కలె క్టర్ రాజర్షి షా దంపతులకు ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు ఘణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులకు చిత్రపటాలను బహుకరించారు.



## వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల

# రక్షణకు చర్యలు

### ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 30 ప్రజా జ్యోతి:

భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో..మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలలో

# నాణ్యమైన విద్య

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు

2 లో..



# ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

**ఖానాపూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని శాసనసభ్యులు ఆదివాసి పోరు బిడ్డ బొజ్జు పటేల్ ప్రకటనలో అన్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద అలనాడు అభివృద్ధికి హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి మరణం చేసుకున్నారని ఈ మేరకు ప్రత్యేక శ్రద్ధతో మన గిరిజన నియోజకవర్గానికి ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి పుష్కలంగా నిధులు కేటాయిస్తారన్న నమ్మకాన్ని ఎమ్మెల్యే బొజ్జపటేల్ వ్యక్తం చేశారు శనివారం హైదరాబాదులో అసెంబ్లీ ప్రారంభ సమావేశాల అనంతరం శాసన సభ ఛాంబర్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కలిశారు. ఉట్నూర్ లోని బిఈడి కాలేజీలో ఖాళీగా ఉన్నబోధన బోధన నేతర సిబ్బంది నియమించాలని సీఎం దృష్టికి తెచ్చామన్నారు ఈ మేరకుసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే బీఈడీ కళాశాలలో సిబ్బంది నియమించేల చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. కడెం ప్రాజెక్టుపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు అ. ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన ఖానాపూర్ నియోజకవర్గం లోని పంటలు, కోతకు గురైన రోడ్ల పూర్తి వివరాలు కలెక్టర్ల ద్వారా సి ఎస్ కు పంపాలని సూచించారు.



రానున్న రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేలా ఉండాలని ఎమ్మెల్యేకు సూచించారు. వర్ష ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు

# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వరద పరిస్థితిని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ట సంపత్, ఎ.సి.పి. ప్రకాష్, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎగువన ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో, జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి, దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు.



ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు



ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.
అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని,



త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.
పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.
ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమరం భీమ్ జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, భోజనశాల, పరిసరాల పరిశుభ్రత, రిజిస్టర్లను పరిశీలించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు అందించే విద్యా బోధన, మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వంట సమయంలో శుభ్రత పాటించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దహేగాం మండల కేంద్రంలో వినాయక నవరాత్రుల అనంతరం గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలించారు

# వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ సమాజ సేవకు కృషి చేయాలి

## ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన ఆదివాసి నాయ కులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)**




ప్రభుత్వ ఉద్యోగులు వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ నే సమాజ సేవకు పాటుపడాలని సకల కళ కళాకారుడు కాత్లె శ్రీధర్ అన్నారు. వృత్తి ధర్మం నిర్వర్తి స్తూ సమాజ సేవ చేస్తున్న ఉపాధ్యాయుడు నైతం జైతు ను శాలువాతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి తుడుం దెబ్బ నాయకు డు సోయం విక్రమ్ మాట్లాడు తూ ఉత్తమ ఉపాధ్యాయుడు నైతం జైతూ తన 20 ఏళ్ల సర్వీ సులో కొన్ని వందల మంది వి ద్యార్థులను తీర్చిదిద్దుతూ వా రికి ఉన్నత విద్యను అందిస్తూ ఆదివాసి సమాజం పట్ల వారికి ఆచారాలపై పరిశోధనలు చే స్తూ తన జాతిని సంస్కృతి సాంప్రదాయాల పట్ల సంపూర్ణ అనుభవంతో అందరినీ చైత న్య పరచడం అభినందనీయం అని అన్నారు. శనివారం ఇంద్ర వెల్లి మండలంలోని మార్క గూ డ గ్రామంలోని ప్రైమరీ స్కూ ల్లో హెచ్ఎంగా ప్రమోషన్ పొం దినందుకుగాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శ్రీధర్ చాకటి, రమేష్ భగవత్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

### కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ని యోజకవర్గం ఇన్చార్జి కంది





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కు దెబ్బతిన్న ప్రాంతాల్లో, నష్ట పోయిన బాధితులను, రైతుల ను తప్పకుండా ఆదుకుంటుం దని, ప్రజలు, రైతులుఏమాత్రం అధైర్యపడవద్దు అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ని యోజకవర్గం ఇంచార్జీ కంది శ్రీ నివాస్ రెడ్డి భరోసాకల్పించారు ఆదిలాబాద్ రూరల్ మండలం లోని పలు వరద ప్రభావిత ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి శనివారం పర్యటించారు. దెబ్బ తిన్న పం టపొలాలను పరిశీలించారు. బాధిత రైతులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. రాష్ట్ర ప్ర భుత్వం వరద బాధితులను త ప్పకుండా ఆదుకుంటుందని తె లిపారు. పంట నష్టపోయిన పే ద బాధిత రైతుకు తక్షణ సా యం కింద 5000/- ఆర్థిక సహా యం అందించారు.

# ఇంటర్ ప్రవేశాలకు గడవు పొడిగించాలి

**ఖానాపూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాల గడువును పొడిగించాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు ఒక కళాశాల నుండి మరో కళాశాలకు మారాలంటే డిలీట్ ఆప్షన్ ఆగస్టు 30 ముగిసిందని ఇప్పటికి ఏ కళాశాలలో చేరని విద్యార్థులు మరో కళాశాలకు మారాలంటే కొంత సమయం అవసరమని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులను ఇంటర్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## గణేష్ మండలి వద్ద అన్నదానం



**ప్రజా జ్యోతి, రూరల్, ఖానాపూర్ ఆగస్టు,30**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని భాగ్యనగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడికి శనివారం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గణేష్ మండలి నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. భాగ్యనగర్ సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

### వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

కడెం,ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి గేట్లు ఎత్తి నీటిని వదలడం తో గోదావరి నిండుగా ప్రవహించి రైతుల పొలాల్లోకి నీళ్ళు చేరి పంట నష్టం వాటిల్లింది. వివరాల్లోకి వెళితే కడెం మండలం లింగాపూర్ గ్రామంలో గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో గోదావరి పరివాహక ప్రాంతంలోని పొలాల్లోకి వరద నీరు వచ్చి



చేరి సుమారుగా 200 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లింది అని గ్రామ రైతులు, ఎమ్మార్వో ప్రభాకర్ కు తెలుపగా , శనివారం రోజున ఎమ్మార్వో ప్రభాకర్, ఆర్ఐ శారద లింగాపూర్ గ్రామంలోని వరద ప్రభావిత ప్రాంతానికి వెళ్లి, నష్టపోయిన పంటలను రైతులతో కలిసి పర్యవేక్షించారు. వరద ఉధృతి తగ్గగానే పంట నష్టాన్ని అంచనావేసి, ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ఇందులో రైతులు ఆకుల లచ్చన్న, మదాసు నాగేష్, బొంగు గంగన్న, ముస్కు రాజు, గోస్కుల మల్లేష్, కుమ్మరి రంజిత్,మాదాసు రాజేశ్వర్ తదితర నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్య మైన విద్య

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 30, (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అం దించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థ లు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పా ఠశాలను సందర్శించి విద్యార్థు లకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, భోజనశాల, పరిసరా ల పరిశుభ్రత, రిజిస్టర్లను పరి శీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వం అన్ని ప్రభు త్వ పాఠశాలలలో విద్యార్థు లకు త్రాగునీరు,విద్యుత్, మూ త్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యా హ్న భోజనంలో పోషక విలు వలతో కూడిన మెనూ అమ లు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు అందించే విద్యా బోధన, మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారుల కు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూ రగాయలు, నాణ్యమైన నిత్యా వసర సరుకులు వినియోగిం చాలని, వంట సమయంలో శుభ్రత పాటించాలని, విద్యా ర్థులకు శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతి లో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యా ర్థులపై ప్రత్యేక దృష్టి సారించా లని తెలిపారు. మండల కేం ద్రంలో కొనసాగుతున్న ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధ నల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన క ల్పించాలని, పనులలో నాణ్య త ప్రమాణాలు పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కొ నసాగుతున్న ఇండ్ల నిర్మాణ ప నులను వేగవంతం చేసి త్వర గా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అ నంతరం దహేగాం మండల కేం ద్రంలో వినాయక నవరాత్రుల అనంతరం గణేష్ విగ్రహాల ని మజ్జన ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యా ర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య బోధన తీరును పరిశీలిం చారు. కాగజ్ నగర్ పట్టణంలో ని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసి న వినాయక నిమజ్జనం ప్రదేశా న్ని సందర్శించి ఏర్పాట్లను పరి శీలించారు.

# ఐకెపి ఉద్యోగులకు స్థాన చలనం

**17 మండలాల్లో 107 మంది సిబ్బంది కి బదిలీ లు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 30,( ప్రజా జ్యోతి)**

గ్రామీణ పేదరిక నిర్మూలన సం స్థ ముఖ్య కార్య నిర్వాహణా ధికారి ఆదేశాల మేరకు జిల్లా లోని వివిధ మండలాలలో క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది అ యిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు, మాస్టర్ బుక్ కీపర్ లు, పా రాలీగల్ లు, మండల సమా ఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్ లకు శని వారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో కలెక్టరేట్ సమావేశ మంది రంలో బదిలీల ప్రక్రియ చేపట్టా రు.ఇందులో భాగంగా జిల్లాలో ని 17 మండలాల్లో పనిచేస్తు న్న 107 మంది క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి వారు ప్రస్తు తం పనిచేస్తున్న స్థానం కాకుం డా వారి స్వంత క్లస్టర్ పరి ధి కాకుండా వారి సీనియారిటీ ప్రకారం ఎంపిక చేసుకున్న స్థా నాలకు అవకాశం కల్పిస్తూ బ దిలీ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కౌన్సెలింగ్ లో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా గ్రామీణాభివృ ద్ధి అధికారి రవీందర్, అదన పు జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి ,




జిల్లా స్థాయిలో పనిచేసే ఏ.పి.యం లు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల




**నిర్మల్ ఆగస్టు 30( జిల్లా ప్రతినిధి )**

నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి పోలీసు శాఖ సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల శోభాయాత్ర సాగబోయే ప్రధాన రూట్‌ను,రహదారి మరమ్మతు పనులు,అలాగే బంగల్ పేట్ చెరువు వద్ద ఉన్న నిమజ్జన ఘాట్‌లను స్వయంగా పరిశీలించారు. శోభాయాత్ర దారిలో కాంట్రాక్టర్లు చేపడుతున్న బారికేడింగ్ పనులు, రహదారి మరమ్మతు పనులు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు బారికేడ్లు సరిగా ఏర్పాటు కావాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా,శోభాయాత్రలో భారీగా జనసమ్మర్ధం ఏర్పడే ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించేలా ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలని, పలు కీలక జంక్షన్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. కాబట్టి అక్కడ పటిష్టమైన బారికేడ్లు, లైటింగ్, డ్రౌన్ ప్రూఫ్ జాకెట్లు, రక్షణ బృందాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు,నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పారిశుద్ధ పనులు ప్రారంభం



**మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్**

ఖానాపూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ) గత ఆగస్టు 27న ప్రారంభమైన గణేష్ నవరాత్రుల సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని వీధులతో పాటు ముఖ్యంగా వినాయక మండపాల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ కార్యక్రమాల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని శానిటరీ ఇన్స్పెక్టర్ పోశెట్టి సానిటేషన్ సూపర్వైజర్ మానాలశంకర్ తెలిపారు ఈ మేరకు పట్టణంలోని నిమజ్జనానికి ముఖ్య రహదారి కి ఇరుపక్కల సానిటేషన్ తో పాటు రోడ్డు మధ్యలో గుంతలు లేకుండా చదును చేస్తున్నారు పట్టణంలో కొన్ని ముఖ్య గణపతులు నవరాత్రులు పూర్తి చేసుకోగా మూడో రోజు నుంచి ఆయా వీధుల్లో గల బాల గణేష్ లు వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఏర్పర్చిన గణేష్లను తో పాటు ఆయా కుల సంఘాల గణపతి విగ్రహాలను నిమజ్జనాలు ప్రారంభిస్తారని ఈ మేరకే పనులు శనివారం నుంచి ప్రారంభించామన్నారు ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలకు గుంతల్లో చేరిన వర్షపు నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ తో పాటు పట్టణంలో దోమలు శోకకుండా పిచికారి చేస్తున్నట్లు సనిటేషన్ సూపర్వైజర్ శంకర్ అన్నారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో శనివారం రోజున నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు పర్యటించారు. మునిపెల్లి, చామనపల్లి, చింతల చాంద, గ్రామాలలో గోదావరి వరద ఉధృతికి నీట మునిగిన పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. వరి 125 ఎకరాలు, పత్తి 48 ఎకరాలు, సోయాబీన్ 315 ఎకరాలు, మొక్కజొన్న 85 ఎకరాలు 495 మంది రైతులు 573 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలతో స్థానిక నాయకులు శ్రీహరి రావుకు వివరించారు. శ్రీహరి రావు వెంటనే వ్యవసాయ అధికారి వసంత్ రావుతో ఫోన్లో మాట్లాడి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి త్వరిత గతిన పంట నష్ట వివరాలు సేకరించి వెంటనే పై అధికారులకు పంపాలని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పంట నష్టం నివేదిక రాగానే ప్రభుత్వానికి వెంటనే అందించాలని అన్నారని శ్రీహరి రావు తెలిపారు.నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు నిర్మల్ నియోజకవర్గం లో కోతకు గురైన పంట నష్టం వివరాల గురించి వివరించగా రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన తెలిపారు. అనంతరం ముని పెల్లి కుర్రు ప్రాంతంలో చిక్కుకుని రాత్రంతా గడిపిన పార్పల్లి తండాకు చెందిన గుగ్లావత్ శంకర్ ను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు శంకర్ కుర్రులో చిక్కుకున్న సంగతి తెలుపగానే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యల గురించి ఆరా తీసినట్లు శ్రీహరి రావు వారి కుటుంబానికి తెలుపగా శ్రీహరి రావుకు గుగ్లావత్ శంకర్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. అనంతరం తిరుపల్లి బ్రిడ్జిని పరిశీలించి నీటి ప్రవాహంతో దెబ్బతిన్న ధర్మారం సోన్ బ్రిడ్జిని పరిశీలించి ప్రవాహంతో కోతకు గురైన రోడ్డును పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు సోంభీమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, ఆత్మ కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కో%శీ%ద్ర నరేష్ రెడ్డి, నాయకులు భూరాజ్, నారా గౌడ్, గురాల లింగారెడ్డి, సమ్మెట రవి, సుంకరి బిర్కుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**మాజీ జెడ్పిటిసి ఓసరాజేశ్వర్**

**లక్ష్మణచాంద, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ అన్నారు.శనివారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతు ఇటీవల భారీ వర్షాలతో గోదావరి వరద తాకిడికి 35 కరెంట్ స్థంబాలు విరిగి 18 ట్రాన్స్ ఫార్మర్లు నేలకొరిగి 5ఇండ్లు కూలిపోయాయని అన్నారు. చింతల్ చాంద, మున్పల్లి, పీచర, పారుపల్లి గ్రామాల నుండి గోదావరి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని ఈ రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ధర్మారం



నుండి సోన్ మద్య బ్రిడ్జ్ కూలిందని తిర్పెల్లి బ్రిడ్జ్ పాక్షికంగా దెబ్బతిన్నదని అన్నారు.వ్యవసాయ పరంగా రైతులు 1950 ఎకరాలలో వేసిన పంటలు మొక్కజొన్న,కంది,ఎసుపు,వరి,సోయాభీన్, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక శ్రద్ద తీసుకొని రైతులకు పంట నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు.

# కళాకారుడు ఊరే గణేష్ ను స న్మానించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 30, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పట్టణంలోని చిం చర్ వాడకు చెందిన కళాకారు డు ఉరే గణేష్ ను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఘనం గా శాలువాతో సత్కరించారు. శుక్రవారం కుమ్మర్ పేట్ లోని కుమార్ జనతా గణేష్ %ళి% నూతి మీది గణపతి%రి% , వద్ద ప్రతిష్టించి న 54 అడుగుల భారీ గణేష్ విగ్రహన్ని అయన సందర్శించా రు. ఈ సందర్భంగా కళాకారు డు ఉరే గణేష్, యువజన సం ఘాల సమితి జిల్లా అధ్యక్షులు బాలశంకర్ కృష్ణ లు స్వామి వి వేకానంద, వినాయక చిత్ర ఫ టాలను ఆయన కు బహుకరిం చారు. జిల్లా కేంద్రంలో భారీ సెట్టింగ్లతో 54అడుగుల వినా యక విగ్రహాన్ని నిర్మిచడం పట్ల కళాకారుణ్ణి ప్రత్యేకంగా అభి నందించారు. భవిష్యత్తులో మరిన్ని నూతన నిర్మాణాలు చేపట్టి జిల్లా కు మంచి పేరు తీ సుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వా హకు లు తోట పరమేశ్వర్, అందె గం గాధర్, ఉత్సవ సమితి ప్రతిని ధులు ప్రమోద్ కత్రి, కందుల రవీందర్, ఏనుగు అఖిల్ రెడ్డి, డాక్టర్ యోగేశ్వర్, తోట ప్రేమ్, శ్రవణ్ కుమార్, బావేష్ చక్కల్ వార్, యువజన సంఘాల స మితి జిల్లా అధ్యక్షులు బాల శంకర్ కృష్ణ, పట్టణ ముఖ్య స ల హాదారుడు ఆదిత్య కండె ష్కర్, ఏలేటి భీంసేన్ రెడ్డి, నా రాయణ్ సిండే, ఆర్.ధిక్షిత్, న గేష్ దుస తదితరులు పాల్గొ న్నా రు.



# ప్రభుత్వ డెడ్ లైన్ గడువు ముగిసిన! దరఖాస్తులకు మోక్షం దక్కిందా!

**మంచిర్యాల రూరల్ ఆగష్టు 30(ప్రజాజ్యోతి)**

ధరణి పోర్టల్ ద్వారా రైతుల సమస్యలు తీర్చుతామని 2019 లో మాజీ ముఖ్యమంత్రి ధరణి పోర్టల్ ను ఆవిష్కరించారు. కానీ ధరణి పోర్టల్ వలన రైతుల సమస్యలు తీరకపోగా మరి కొన్ని కొత్త సమస్యలతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రావడం దురదృష్టకరం. ఆర్ఓఆర్-2025 చట్టాన్ని తీసుకొచ్చి రెవెన్యూ యంత్రాంగమే గ్రామాలలో రైతుల సమస్యలపై దరఖాస్తులు తీసుకొని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారులు సైతం ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు వారి సమస్యలను పరిష్కార నిమిత్తమై దరఖాస్తుల అందజేసి నెలలు గడుస్తున్న రెవెన్యూ అధికార యంత్రాంగానికి దరఖాస్తులు మోయలేని గుది బండగా మారాయని వారి పై అధికారులతో వద్ద మొరపెట్టుకున్నట్లు సమాచారం.మంచిర్యాల మండలం లో 2 రెవెన్యూ విలేజ్ లను కలుపుకొని 502 దరఖాస్తులు రైతుల వద్ద నుండి స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. మిస్సింగ్ సర్వేనెంబర్ -213,ఎక్స్టెండ్ కరెక్షన్ -16, పెండింగ్ మ్యూటేషన్ -26, నేమ్ కరెక్షన్-04, అసైన్ ల్యాండ్ పట్టా -09, ప్రోహిబిటెడ్ ల్యాండ్ పట్టా-09, సాదాబైనామా ఇతర దరఖాస్తులు -105 గ్రామ రెవెన్యూ సదస్సులలో రైతులు వారి భూ సమస్యలపై దరఖాస్తులు అందజేశారని తెలిపారు.మంచిర్యాల మండలానికి కూతవేటు దూరంలో ఉన్న నస్పూర్ మండలం 5 విలేజ్ లను కలుపుకొని మండలంగా అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. నస్పూర్, తాళ్లపల్లి, తీగల పహాడ్, సీతారాంపల్లి రెవెన్యూ విలేజ్లలో రైతుల వద్ద నుండి గ్రామ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు అధికారులు రైతుల నుండి స్వీకరించారు. రైతుల వద్ద నుండి పూర్తిస్థాయిలో 107 దరఖాస్తులు అందాయి.మిస్సింగ్ సర్వేనెంబర్ -16, డిఎస్ పెండింగ్ -26, విరాసత్-15, ఎక్స్టెండ్ కరెక్షన్ -08, పెండింగ్ మ్యూటేషన్ -03, డి ఎస్ పెండింగ్ -26, జాయింట్ పట్టా-02, నోషనల్ ఖాతా టూ పట్టా ట్రాన్స్ఫర్ -04, నాల టూ అగ్రికల్చర్ మార్పు-01, అవుట్ సైడ్ టు అగ్రికల్చర్ -01 ,సాదా బైనామా ఇతర దరఖాస్తులు -19 దరఖాస్తులను రైతుల నుండి గ్రామ రెవెన్యూ సదస్సులో అధికారులు తీసుకోవడం జరిగింది. జిల్లాల పునర్వ్యజన విభజనలో భాగంగా మంచిర్యాల సబ్ డివిజన్ లో హాజీపూర్ మండలం 21 రెవెన్యూ విలేజ్ లను కలుపుకొని మండలంగా ఏర్పడింది. వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట, రాపల్లి, సబ్బేపల్లి, ధర్మారం, చందనాపూర్, దొనమండ, గడ్పూర్ ఇతర గ్రామాలను కలుపుకొని హాజీపూర్ మండలం కొనసాగుతుంది. మిస్సింగ్ సర్వేనెంబర్ -285, డిఎస్ పెండింగ్ - 48, విరాసత్-141, ఎకెండ్ కరెక్షన్ -67, పెండింగ్ మ్యూటేషన్ -32, నేమ్ కరెక్షన్-14, అసైన్ ల్యాండ్ పట్టా -34, ప్రోహిబిటెడ్ ల్యాండ్ పట్టా-27, సాదా బైనామా -164,భూమి స్వభావం మార్పు-01, నేషనల్ ఖాతా టు పట్టా ట్రాన్స్ఫర్ -67, నాలా కన్వర్జేషన్ -22, ఆధార్ అప్డేటెడ్ -03, ఖాతా మేర్జింగ్-02, సర్వేనెంబర్ సబ్ డివిజన్ మార్పు -01, పి ఓ టి కేసులు-213, పట్టాదారు పేరు తొలగింపు -10, 38-ఈ పట్టా-01, పార్టిషన్-01, న్యూ అసైన్మెంట్-01 దరఖాస్తులను రైతుల నుండి గ్రామ రెవెన్యూ సదస్సులలో అధికారులు రైతుల వద్ద నుండి స్వీకరించిన మాట అందరికీ తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ యంత్రాంగానికి ఆగష్టు15 నాటికి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని అధికారులకు డెడ్ లైన్ గీసింది.ప్రభుత్వ ఊహకు అందని విధంగా సదస్సులలో దరఖాస్తులు అందాయి. వందల సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను అతి తక్కువ సమయంలో పరిష్కరించడం సాధ్యం కాకపోవడంతో వచ్చిన దరఖాస్తులో 50 శాతం అధికారులు పరిష్కారం చూపలేదని రైతులు వాదిస్తున్నారు.మరోవైపు కొంతమంది అధికారులు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులు పరిష్కారం చూపడంలో కావాలనే జాప్యం చేస్తున్నారని సమాచారం తెలిసింది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు అందించిన దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# నేడు సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ( హెచ్ఎంఎస్) గౌరవాధ్యక్షురాలిగా కవిత నియామకం

## యూనియన్ ప్రతినిదుల సభలో ఏకగ్రీవంగా ఎన్నుకోనున్న సంఘం నేతలు

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలు శనివారం శ్రీరాంపూర్ లో ప్రారంభం అయ్యాయి. రెండు రోజుల పాటు ఈ మహా సభలు జరుగనున్నాయి. మొదటి రోజు కేవలం నాయకులు, కార్యకర్తలతో సభను నిర్వహించి రెండవరోజు జరిగే సభలో ప్రతి నిధుల తో కూడిన సభలో ప్రతిపాదించి తీర్మాన చేసే ప్రతినిదుల సభను నిర్వహించి నేడే రెండవరోజైన ఆదివారం హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షురాలిగా కవిత నియామ కానని అందరి ఆమోదంతో ప్రకటించనున్నారు. ఈ విషయాన్ని యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్అహ్మద్ కూడా ధ్రువీకరించారు. ప్రస్తుతం ఎంఎల్సి కవిత అమెరికా పర్యటనలో ఉన్నారు . ఇంకా కొన్ని రోజుల పాటు ఆమె అమెరికాలోనే ఉంటారని సమాచారం . ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలకు కవిత రాకున్న కూడా ఆమెకు సమాచారం అందించి ఆమెను ఏకగ్రీవంగా హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కు ప్రతినిధులు గౌరవాధ్య క్షురాలిగా కవిత నియామకానికి ఆమోదం తెలుపుతు న్నారు . సింగరేణి వ్యప్తంగా జాగృతి లో ఉంటూ బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం టిబిజికేఎస్ లో ఉన్న నాయ కులు కార్యకర్తలు కవిత ఆదేశాల మేరకు సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ లో చేరి కండువా కప్పుకోనున్నారు. ఇదివరకే బిఆర్ఎస్ అను బంధ కార్మిక సంఘం టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షురాలిగా కవితను తొలగించిన తర్వాత హైదరాబాద్లోని కవిత నివాసంలో సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ నాయకులు భేటీ కావడం , సింగరేణి లో ఉన్న పలు అంశాలపై చర్చించడం ,వాటి పై పోరాటాలకు సిదం కావడం జరిగింది . దాంతో హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కు కవితను గౌరవ అధ్యక్షరాలిగా అపుడే నిర్ణయం చేశారు . అయితే అధికారికంగా బై లాస్ ప్రకారం యూనియన్ ప్రతినిధుల సభలో నిర్ణయమ జరగాలి కాబట్టి నేడు కవిత నియామకం జరుగుతున్నది .

# మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ఆగడానికి అనుమతి మంజూరు

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



ఎట్టకేలకు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ఆగడానికి అనుమతి మంజూరు అయింది . ఈ విషయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శనివారం తెలిపారు . పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ఆగడానికి అనుమతి మంజూరు కోసం నిరంతర కృషి చేశారు .గత ఒక సంవత్సరం పాటు ఎంపీ రైల్వే మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ , సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే బోర్డు చైర్మన్‌లను పలుమార్లు కలసి వినతులు అందజేశారు. ఈ పట్టుదలతో చేసిన అనుసరణల ఫలితంగానే ఈ రోజు మంచిర్యాల్ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరినట్లు ఎం పి తెలిపారు .పరిశ్రమల అభివృద్ధిలో వేగంగా ఎదుగుతున్న మంచిర్యాల వందే భారత్ రైలు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఆగడము వల్ల భవిష్యత్ వృద్ధికి కీలక కేంద్రంగా నిలుస్తుందని అన్నారు .అలాగే వందే భారత్ ఆగడానికి అనుమతి లభించడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు, కార్మిక వర్గాలకు, పరిశ్రమల కు ప్రయాణ సౌలభ్యం పెరగనుందని అన్నారు . ప్రజల అవసరాలను కేంద్రానికి వినిపించి విజయవంతం చేసిన ఎంపీ వంశీకృష్ణకు మంచిర్యాల ప్రజలు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు .ఈ ఆగింపు మన జిల్లాకు అభివృద్ధి దిశగా మరో బలమైన అడుగుగా నిలుస్తుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు . ప్రజల ఆశయాలను సాధించడంలో ఎంపీ కృషి చరిత్రలో నిలిచిపోతుందని అభిప్రాయ పడ్డారు.

## మందమర్రి యువకుడు విష్ణు జాతీయ స్థాయిలో 4 పథకాలు సాధించాడు

**మందమర్రి , ఆగష్టు 30 ( ప్రజాజ్యోతి) :**

జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన పేగంబరం విష్ణు నాలుగు పథకాలు సాధించాడు. హైదరాబాద్‌లో జరిగిన ఐసిఎన్ బాడీ బిల్డింగ్ కేటగిరీలలో జీకే ఫిట్నెస్ హబ్ యూనిసెక్స్ జిమ్‌లో శిక్షణ పొందిన విష్ణు ఈ విజయం సాధించాడు.



ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్, జీకే జిమ్ యజమానులు బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ తదితరులు విష్ణును అభినందించారు. విష్ణు మాట్లాడుతూ జీకే ఫిట్నెస్ హబ్ సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అదేవిధంగా వినయ్ కుమార్‌ను బెల్లంపల్లి ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

## పోగుల చిన్నయ్య కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆర్థిక సహాయం

**మందమర్రి , ఆగష్టు 30 (ప్రజాజ్యోతి ) :**

దీపక్ నగర్‌కు చెందిన పోగుల చిన్నయ్య (పెరాలిసిస్‌తో బాధపడుతున్నారు) కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ?4,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం బిర్లా ఓపస్ పెయింట్స్ మేనేజర్ భరత్ గారి కుమార్తె లౌక్య యాంసాని పుట్టినరోజు సందర్భంగా జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్ మాట్లాడుతూ, పేదలకు ఎల్లప్పుడూ సహాయం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజకుమార్, ఎండి జావిద్ పాషా, తిరుమల్ రెడ్డి, ఎండి జావిద్ ఖాన్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# జె.ఎన్.సింగ్ ప్లాంట్ ను నిరంతరం సక్రమంగా పనిచేయడంలో ముఖ్య పాత్ర పోషించారు

**సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు**

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో చీఫ్ ఆఫ్ (ఓ %ఆ% ఎం) జె. ఎన్. సింగ్ సింగరేణి ఎస్టిపిపి ప్లాంట్ ను నిరంతరం సక్రమంగా పనిచేయడంలో ముఖ్య పాత్ర పోషించారని సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు అన్నారు . ఎస్టిపిపి లో విధులు నిర్వర్తించిన జె. ఎన్. సింగ్ కాంట్రాక్టు పీరియడ్ శనివారం తో ముగుస్తున్న సందర్భంగా ఆయనను ఎస్టిపిపి ఉద్యోగులు శనివారం ఎస్టిపిపి లో శాలువాతో ఘనంగా సన్మానించి, పూల మొక్కను, మెమెంటోను బహుకరించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ డి సత్యనారాయణ రావు మాట్లాడుతూ, జె ఎన్ సింగ్ గారు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి అధిపతిగా ఉంటూ ప్లాంట్ ను నిరంతరం సక్రమంగా పనిచేయడంలో ముఖ్య పాత్ర పోషించారని, అలాగే ప్లాంట్ లో చిన్న, చిన్న సమస్యలు ఎదురైనప్పుడు ఆ విభాగానికి సంబంధించిన ఇంజనీర్లకు ముఖ్యమైన సలహాలు సూచనలు ఇచ్చే వారనీ, తద్వారా ప్లాంటును తిరిగి తొందరగా వినియోగంలోకి తీసుకరావడంలో తాను చేసిన సేవలు



మరువలేనివని కొనియాడారు. ప్లాంట్ లో సమస్య ఎదురైతే తక్షణమే అది రాత్రి అయినా, పగలైనా ఆ ప్రాంతానికి వెళ్లి స్వయంగా పర్యవేక్షించడం వారి అంకిత భావాన్ని తెలుపుతుందన్నారు. అలాగే ప్లాంటును మరింతగా అభివృద్ధి చేయడంలో ముఖ్య సూచనలు ఇచ్చేవారని, ప్లాంట్ కు, సింగరేణి కంపెనీకి జే ఎన్ సింగ్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేని వని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి , జిఎం(పిసిఎస్) ఎం నరసింహారావు , సీఎంఓ ఏ ఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్ , ఏజిఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, ఏజిఎం ఎస్ శ్రీనివాస్ , డీజీఎం(సివిల్) అజాజుల్లా ఖాన్ , డిజిఎం (ఐ ఈ డి) ఎం ప్రభాకర్ రావు , డిజీఎం(పర్సనల్) డి కిరణ్ బాబు, ఎస్ఓటు ఈడి కే వెంకటయ్య, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి

## రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి

**తాండూర్ ఆగస్టు 30( ప్రజా జ్యోతి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తాండూర్ మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలనిబి ఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ కల్పన కు వినతి పత్రం అందజేశారు.



అనంతరం ఆ పార్టీ తాండూర్ మండల శాఖ అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు మాట్లాడుతూ తాండూర్ మండలంలో చాలా గ్రామాల్లో వర్షాల వల్ల పొలాలు కొట్టుకు పోయాయి. గండ్లు పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో ఇసుక మెటలు చేసాయి. కాబట్టి వంట నష్టం తీవ్రతను అధికారులు పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. లేకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

# వరదతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి

**రఘునాథ వెరబెల్లి, బీజేపీ నాయకులు**

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

వరదతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణమే 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ నాయకులు



రఘునాథ వెరబెల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్ , ఎల్లంపల్లి డామ్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం తో వరద నీటితో మంచిర్యాల పట్టణం ఎన్టీఆర్ నగర్, రామ్ నగర్ లలో వరద నీరు ఇండ్లలోకి చేరడంతో శనివారం ఆ ప్రాంతాలను బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ నాయకులు సందర్శించారు . నీట మునగిన ఇండ్లను పరిశీలించి బాధిత ప్రజలను పరామర్శించారు .ఈ



సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వము నిర్ణయించిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వలన గత నాలుగు సంవత్సరాలుగా మంచిర్యాల పట్టణం బ్యాక్ వాటర్ మునిగి ప్రజలు తీవ్ర నష్టపోయారన్నారు . ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంచిర్యాల ఎమ్మెల్యే కరకట్టకు 6 నెలల క్రితం శంకుస్థాపన చేసి ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభించలేదని, వరదతో ఇండ్లలోకి నీరు వచ్చి నష్ట పోయిన బాధితులకు ప్రభుత్వం తక్షణమే 25 వేల రూపాయలు సహాయం, వారికి శాశ్వత ఇండ్లు మంజూరు చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు అమిరిశెట్టి రాజ్ కుమార్, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, మేడికొండ శ్రీనివాస్, బింగి ప్రవీణ్, సత్యనారాయణ, బియ్యాల సతీష్ రావు, జయ రామ రావు, అవిడపు రాజా బాబు, కంకణాల సతీష్, రాజబాబు, చిరంజీవి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల నియోజకవర్గానికి తక్షణమే వెయ్యి మెట్రిక్ టన్ను యూరియాను కేటాయించాలి

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ సీనియర్ నాయకులు**

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల నియోజకవర్గానికి తక్షణమే వెయ్యి మెట్రిక్ టన్ను యూరియాను కేటాయించాలి బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు . మంచిర్యాల జిల్లాలో దళారులు కృత్రిమంగా సృష్టించిన యూరియా కొరత వల్ల రైతులు ఎదురుకుంటున్న సమస్యలను శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రూ నాయక్ ను రైతుల తో కలిసి వివరించారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, జిల్లా వ్యవసాయ అధికారుల సమన్వయం లోపం వల్లన జిల్లాలో రైతులకు యూరియా కష్టాలు



వచ్చాయని, రైతులకు యూరియా దొరకక కొనుగులు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అధికారులు దళారులతో కుమ్మక్కై కృత్రిమంగా యూరియా కొరత సృష్టిస్తున్నారని, మంచిర్యాల అసెంబ్లీ లో తక్షణమే వెయ్యి మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందించాలని, కృతిమ కొరత సృష్టించిన దళారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, మాధవరపు వెంకట రమణ రావు, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామి రెడ్డి, అమిరిశెట్టి రాజ్ కుమార్, బొలిశెట్టి అశ్విన్, కుర్రే చక్రి, కొట్టే ప్రశాంత్, బొడ్డు తిరుపతి , రైతులు పాల్గొన్నారు.

# ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయం

**ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి**

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయమని ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి అన్నారు .ఈ మేరకు మేరకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో జైపూర్ గ్రామంలో గల గ్రామపంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి మాట్లాడుతూ, ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలన్నారు.ఎస్టిపిపి డిస్పెన్సరి వైద్యులు డా. రవీందర్ మాట్లాడుతూ, ఈ వైద్యశిబిరంలో గ్రామప్రజలు వైద్యపరీక్షలు చేయించుకున్నారని, వారికి తగు మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, డా. రవీందర్ ,ఎస్టిపిపి హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# తాండూర్ మండల కేంద్రానికి సెప్టెంబర్ 6న మంద కృష్ణ మాదిగ రాక . .

తాండూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)



తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ సదస్సు జిలకర శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ గెలిచిన వెంటనే వికలాంగులకు 6000 పెన్షన్, వితంతువులకు ఒంటరి మహిళలకు మరియు వివిధ రకాల చేయూత పెన్షన్ దారులందరికి 4000 రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా పేదల పెన్షన్ ఎగబడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు పైన యుద్ధం చేయడం కోసం పెన్షన్ దారులు అందర్నీ ఏకం చేయడం కోసం సెప్టెంబర్ 6న తాండూర్ మండల కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది కావున ఈ మీటింగ్ కు నియోజకవర్గ పరిధిలో ఉండే అన్ని మండలాల పెన్షన్ దారులందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ కోరడం జరిగిందికార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి రత్నం ఐలయ్య మాదిగ, కాసిపేట కృష్ణ మాదిగ, ఆయిల్ల గణేష్ మాదిగ, సునామి తరంగి మాదిగ, న్యాతరి శివ మాదిగ, ఇడిగిరాల అరుణ్ మాదిగ, అబ్బు, ఇప్ప శ్రీనివాస్ మాదిగ, పులగం రవి పటేల్, గొడిసేల సతీష్ మాదిగ, కంబాల రాజ్ కుమార్ మాదిగ, %వీణ% రజాక్, ఇప్ప బాల కృష్ణ మాదిగ, %వీణ% సలీం, ఇప్ప ప్రభాకర్ మాదిగ, కుమార్, భాను, మల్లేష్, సంతు, స్వామీ, రాజు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు పంటల నష్టం.....అన్నదాతల కన్నీళ్లు

బెల్లంపల్లి ఆగస్టు 30(ప్రజాజ్యోతి

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బెల్లంపల్లి లో రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. మండలం లో చాలా ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. ఈ వర్షాల వల్ల చాలా మంది రైతులు నష్టపోయారని అంచనా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో పంట పొలాలు చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. పొలాల్లో రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో వేసిన పంటలు కుళ్ళిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ప్రత్యేకించి వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అనేక చెరువులు, కుంటలకు గండ్లు పడటం, రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పంట నష్టంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.10,000 పరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇంకా ఎక్కువ చెల్లించాలని రైతు సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ప్రభుత్వం త్వరలోనే నష్టాన్ని అంచనా వేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.పరిహారం చెల్లింపులో జాప్యంప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు గతంలో జరిగిన నష్టానికి కూడా ఇప్పటివరకు పరిహారం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుపంట నష్టాన్ని నివారించడానికి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. నీరు నిలిచి ఉన్న పొలాల నుండి నీటిని తొలగించడం, తెగుళ్లను నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని సలహాలు ఇస్తున్నారు. భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

చిన్నపిల్లలకు స్వయంగా అన్నం వడ్డించిన సీపీ

మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు . సీపీ స్వయంగా మంథని డివిజన్ హ్యాండ్ క్యాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ, బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి అధికారులు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, ఆర్ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల ఎదుగుదల పై తల్లులకు అవగాహన కల్పించాలి

తాండూర్ ఆగస్టు 30( ప్రజా జ్యోతి)

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎదుగుదల పై అంగన్వాడీ టీచర్ లు వారి తల్లులకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కర్ర రమాదేవి అన్నారు . శనివారం మండలం లోని రేచిని రైల్వే స్టేషన్ అంగన్వాడీ కేంద్రం లో బాల్యారంబ సంరక్షణ విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి పిల్లల పెరుగుదల పై అంగన్వాడీ టీచర్ లు ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు . 5సంవత్సరాల వరకు వారి పెరుగుదల , కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తు ఉండాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు . 5సంవత్సరాల వయస్సు వరకు పిల్లల మెదడు 80 శాతం పెరుగుతుందని ఈ దశ ఎంతో కీలకమన్నారు . ఈ సమావేశం లో అంగన్వాడీ టీచర్ లు సిబ్బంది ఉన్నారు .



# మంచిర్యాల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో తాతమ్మలతో పోషకాహార దినోత్సవము

మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):







మంచిర్యాల లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శనివారం విద్యార్థుల తాతమ్మ లతో కలిసి పోషకాహార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మంది తాతమ్మలు ఈ కార్యక్రమంలో పాల్గొని నూనె వాడకుండానే ఆహారాన్ని ఎలా తయారు చేయాలో చెబుతూ ఆహారాన్ని తయారు చేసారు. తయారు చేసిన ఆహారాన్ని చిన్నారులకు ప్రేమగా తినిపించారు . అంతే కాదు విద్యార్థులను అలరిస్తూ ఎంతో ఉత్సాహకంగా తాతమ్మ లు కూడా ఆటల్లో పాల్గొనడం విశేషం . ఈ సందర్భంగా విజేతలకు స్కూల్ యాజమాన్యం బహుమతులను ప్రదానం చేసింది. ఈ కార్యక్ర మంలో స్కూల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్, అకాడ మిక్ కోఆర్డినేటర్ రోజా రాణి, ఇంచార్జ్ కృష్ణవేణి లు పాల్గొన్నారు.

## ఆదివాసీ అమరుడు కీర్తి శే: రొడ్డ చిన్న రమేష్ 5 వ వర్ధంతి



కాసిపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)

శనివారం కాసిపేట మండలం లోని దేవాపూర్ నాయకపుగుడ లో ఆదివాసీ అమరుడు కీర్తి శే: రొడ్డ చిన్న రమేష్ 5 వ వర్ధంతి కార్యక్రమనీ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఇంటి నుండి పూజ సామగ్రితో ఊరేగింపు గా సమాధి వద్దకి వెళ్లి ఆదివాసీ నాయకపోడ్ కుల సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి,జెండా ఆవిష్కరణ చేసే ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ జాతికి ఆయన చేసిన సేవలు యువతరానికి ఆదర్శం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కొమ్ముల బాపన్న ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్ది శ్రీనివాస్ కాసిపేట మండల అధ్యక్షులు రొడ్డ రాజయ్య దేవాపూర్ గ్రామ పెద్ద రొడ్డ లచ్చులు పూజారి,బుర్ర రాజేష్ నాయకులు ఆనంద చారీ ,కొలకని లక్ష్మి మహిళ సంఘం నాయకురాలుకొమ్ముల రజిత విద్యార్థి సంఘం మహిళ కార్యదర్శి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ కోటా తొలగించి, ముస్లింగా పరిగనించాలి

కాసిపేట, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి)



కాసిపేట మండలం చిన్న ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య సునీత అలియాస్ షేక్ సనాకు సంబందించి రిజర్వేషన్ విషయంలో చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ కు వినతి పత్రం అందించారు. మాజీ సర్పంచ్ భూక్య సునీత ముస్లిం గా మతం మార్చుకుందని, కాని ఎస్టీ కోటా కింద రిజర్వేషన్ పొందుతు%శీ%దన్నారు. అక్రమంగా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం, ఓటు హక్కు కలిగి ఉందని, ఎస్టీ కోటా నుంచి తొలగించి, ముస్లిం గా నమోదు చేయాలని కోరారు.

# టీఎన్జీవో హౌసింగ్ బోర్డ్ సొసైటీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద . వినాయక మండపాల పూజల్లో ప్లాస్టిక్ రహిత పదార్థాలు వినియోగించాలని వినూత్న ప్రచారం




**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల కలెక్టరేట్ రోడ్లో గల టీఎన్జీవో హౌసింగ్ బోర్డ్ సొసైటీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద వినాయక మండపాల పూజల్లో ప్లాస్టిక్ రహిత పదార్థాలు వినియోగించాలని నిర్వాహకులు వినూత్న ప్రచారం చేశారు .శనివారం ఇక్కడ జరిగిన అన్నదానం లో ఈ మండలి వద్ద పర్యావరణహి వినాయకుని పూజల కోసం భక్తులందరూ తప్పనిసరిగా పూజ సామాగ్రిని సింగిల్ యుజ్ ప్లాస్టిక్ రహిత, బట్ట జనపనార, కాగితం, ప్రకృతి మిత్ర పదార్థాలతో చేసిన సంచులనే వాడాలని అన్నదానం అల్పాహార దానాల సందర్భంలో స్టీల్ , పళ్ళాలు, స్టీలు గ్లాసులతో పాటు ప్రసాద వితరణలో, సహజమైన విస్తరాకులు, దొప్పలను వాడాలని కోరారు . అలాగే ప్లాస్టిక్ రహిత చెంచాలను వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంచి పండుగల యొక్క పరమార్థాన్ని కాపాడాలనీ కాలుష్యం మండపాలు కాలుష్య కారకాలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాల్టా అథారిటీ రాష్ట్ర సభ్యులు, పర్యావరణవేత్త, ఉత్సవ కమిటీ నిర్వహణ అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి ప్రచారం చేశారు. టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి, తాసిల్దార్ సంఘర్షు సంతోష్ , ఉత్సవ కమిటీ బాధ్యులు పొన్న మల్లయ్య, మొండయ్య, వెంకటేశ్వర్, మహిళ కార్యకర్తలు స్వర్ణ, సత్యవతి, రాధ భక్తులు, బాలలు పాల్గొన్నారు. నేడు అన్నదానంను బొమ్మ రాజేశ్వర్ రెడ్డి, అంజయ్య దంపతులు చేశారు. ప్రతి రోజు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని, శుక్రవారం రాత్రి కాకర్ల వెంకటేశ్వర్ బృందంచే భజన కార్యక్రమం నిర్వహించబడినట్లు టీఎన్జీవో హౌసింగ్ బోర్డ్ సొసైటీ సిద్ధి వినాయక గణేష్ మండలి నిర్వాహకులు తెలిపారు.

# పోలింగ్ స్టేషన్ ల జాబితాల పై వివిధ పార్టీల నేతలతో సమావేశం



**కాసిపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండల పరిషత్ కార్యాలయం లో శనివారం ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలో 2 వ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు 2025 సర్పంచ్/వార్డ్ మెంబెర్ ఎన్నికల డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ల జాబితా పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో తో సమావేశం ఏర్పాటు చేసి వారి అభ్యంతరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైదం రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి అగ్గి సత్తయ్య వాసుదేవ్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం




**మందమర్రి , ఆగష్టు 30 ( ప్రజాజ్యోతి):**

మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ ట్రైన్కి హాల్టింగ్ కల్పించిన సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు మందమర్రిలో పాలాభిషేకం చేశారు. ప్రజల సౌకర్యం కోసం కేంద్రం, రైల్వే మంత్రిత్వ శాఖతో చర్చించి హాల్టింగ్ సాధించారని నేతలు కొనియాడారు. కార్యక్రమంలో యాదవ సంఘం నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమజ్జన స్థల ఏర్పాట్ల పరిశీలన...



**తాండూర్ ఆగస్టు 30( ప్రజాజ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రోజున జరిగే నిమజ్జన స్థల ప్రదేశాన్ని సంబంధిత అధికారులు పరిశీలించడం జరిగింది. తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో జరిగే వినాయక శోభాయాత్ర అనంతరం గణనాథులను స్థానిక పెద్ద చెరువుతోపాటు రైల్వే స్టేషన్ సమీపంలో గల అండర్ బ్రిడ్జి ప్రదేశాలను పరిశీలించడం జరిగిందని పర్యవేక్షించారు

# యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 30 ప్రజా జ్యోతి**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సామాజిక ఆవిష్కరణలు - సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చుని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18- 35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాల్గొన్నారు.



# సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కాగజ్ నగర్ రూరల్: ఆగస్టు30 (ప్రజా జ్యోతి)**

ఈ రోజు కాగజ్ నగర్ మండలం లోని చింతగుడ గ్రామంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, చింతగుడా విద్యార్థులకు స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలు ప్లాస్టిక్ నుండి విముక్తి అనే అంశంతో నిర్వహించబడ్డాయి. వ్యర్థాలను వినియోగించి ఉపయుక్తమైన వస్తువులు తయారు చేసే వేస్ట్ టు వెల్త్ పోటీ, వస్త్ర సంచులపై చిత్రలేఖనం వంటి పోటీలు విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించడం జరిగింది అని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎం.ఎస్. గిరి (జీఎం%-%హెచ్ఆర్ %డ% ఐఆర్), శ్రీ వాసాల ప్రభాకర్ (మండల విద్యా అధికారి), ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బదుగు శ్రీనివాస్, రేవతి (అసిస్టెంట్ మేనేజర్, %జూ=%), ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం



అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం, విద్య ద్వారా స్థిరమైన భవిష్యత్తును నిర్మించడం అత్యంత ముఖ్యమని అన్నారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ విద్యా అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాల పట్ల సిర్పూర్ పేపర్ మిల్స్ చూపిస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీరాంపూర్ 3 అండ్ 3ఏ గని లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగికి సన్మానము



**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సుదీర్ఘ కాలం సింగరేణి సంస్థలో పనిచేసి శనివారం శ్రీరాంపూర్ 3 అండ్ 3ఏ గని లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగి టిండాల్ కార్మికుడు చింతల రవి దంపతులకు గని ఆవరణలో పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఉద్యోగి చింతల రవి చేసిన సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని మేనేజర్ వెంకట్ రావు పాల్గొన్నారు . ఉద్యోగ విరమణ పొందిన టిండాల్ కార్మికుడు చింతల రవి దంపతులను శాలువాలు , మేమొంటో, పూల మాల లతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి గని వెల్ఫేర్ ఆఫీసర్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, అండర్ మేనేజర్లు మల్లేష్, మధుకర్, పూర్ణ చందర్, వంశి, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కాంతి కుమార్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియు పిట్ సెక్రటరీ మురళి చౌదరి ,ఉద్యోగులు కూడా ఉద్యోగ విరమణ సన్మాన గ్రహీతను ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్నివిజయ వంతం చేశారు.

# శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101 వ జన్మదిన వేడుకలు

**కాసిపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)**

నేను మరణించవచ్చు నా ధ్యానము మరణించవచ్చు కానీ నా జ్ఞానం ఎప్పటికీ మరణించదు అని బోధించి సత్యం, అహింస, ధర్మం, ప్రేమ, సేవాగుణాలే సర్వమానవాళికి మార్గం చూపుతుందని, ధ్యానం ద్వారా, తన భోధనలతో, ఆధ్యాత్మిక మార్గంలో ఎందరో మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు సంత్ పూలాజీ బాబా 101 వ జన్మదిన వేడుకల ను కాసిపేట మండలంలోని ఇప్పలగూడ ధ్యాన కేంద్రంలో స్థానిక బాబా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ముందుగా బాబా చిత్రపటాలకు హారతి అందించి ధ్యాన ధారణ చేశారు అనంతరం భక్తులందరూ భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో పెంద్రం రాజు ధ్యాన కేంద్రం అధ్యక్షులు కుర్సింగ అచ్యుత్ రావ్ వేద్మ బాపురావ్ కనక మాన్కు కనక రాము మడవి శేఖర్ ఆత్రం రాజు పంద్రం హనుమంత తదితరులు పాల్గొన్నారు



# వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇచ్చినందుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సికింద్రాబాద్- నాగ్ పూర్ మధ్య నడిచే వందే భారత్ రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ కల్పించాలని రైల్వే బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శుక్రవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి ఇతర బీజేపీ నాయకులు మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్, రాష్ట్ర నాయకులు రఘునాథ్ లు



మాట్లాడారు . బీజేపీ నాయకుల పోరాట ఫలితంగా నేడు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు హాల్టింగ్ కు ఆమోదం లభించిందని తెలిపారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు మాటలు కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, రైల్వే బోర్డు చైర్మన్ మరియు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఈ రైలు హాల్టింగ్ తో సికింద్రాబాద్ నాగ్ పూర్ వెళ్లడానికి ప్రజలకు సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర రావు, దుర్గం అశోక్ గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రవర్తి, కమలాకర్ రావు, ముత్తె సత్తయ్య, జోగుల శ్రీదేవి, మంత్రి సురేఖ, ఠాకూర్ ఉదయ్ శ్రీ, వైద్య శ్రీధర్, మహీధర్ గౌడ్, బొలిశెట్టి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

### ... అలరించిన విద్యార్థుల ఆటపాటలు

**మందమర్రి టౌన్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి**

మందమర్రి అందుల పేట సమీపంలో గల సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను కరస్పాండెంట్ హీరలాల్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినుల ఆటపాటలు అందరినీ అలరించాయి ఈ సందర్భంగా కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ విద్యలో ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థినిలు అన్ని విభాగాల్లో రాణించాలని ఆయన తెలిపారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ప్రతి విద్యార్థిని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని పిల్లల్ని చదివిస్తున్నారని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థినిలు మెలగాలని ఆయన సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం నూతనంగా వచ్చిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# నిమజ్జన ఏర్పాట్ల స్థల పరిశీలన



బెల్లంపల్లి ఆగస్టు 30 ప్రజాజ్యోతి %న1

%గణపతి నవరాత్రుల సందర్భంగా నిమజ్జనోత్సవం నిర్వహించేందుకు బెల్లంపల్లిలోని పోచమ్మ చెరువు వద్ద కార్యక్రమం స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ రమేష్, %ాూజూ% రవి కుమార్, రూరల్ %జ×% హనూక్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ... గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముగిసేలా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

# గణిత జ్ఞాన విజ్ఞాన మేల ప్రారంభించిన డా. కొత్తపల్లి శ్రీనివాస్




కాగజ్ నగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన కొమురం భీం జిల్లా మరియు మంచిర్యాల్ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో గణిత జ్ఞాన విజ్ఞాన మేల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కొత్తపల్లి శ్రీనివాస్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు అనంతరం ఏర్పాటు చేసిన గణిత జ్ఞాన విజ్ఞాన మేలలో విద్యార్థుల రూపొందించిన వివిధ రకాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిరల జిల్లా అధ్యక్షురాలు కొత్తపల్లి అనిత, జిల్లా కార్యదర్శి హనుమండ్ల రాజన్న, సహ కార్యదర్శి మైలారపు మురళి, హితేష్ అగర్వాల్, పూదరి సత్యనారాయణ, దాగామ గోవిందరావు, చిలువేరు సత్యనారాయణ, ఇందూరి వెంకటేష్, అరుణ్ లోయ, చిలువేరు ప్రవీణ్, రాపల్లి సదానందం, శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు ఆచార్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### లక్షెటిపేట కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ పట్టా.

లక్షెట్టిపేట ఆగష్టు 30(ప్రజాజ్యోతి):
ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ అతిథి అధ్యాపకుడు సతీష్ కుమార్ కంప్యూటర్ విభాగంలో డాక్టరేట్ పట్టా కోసం పి. హెచ్. డి వైవా పూర్తి చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. మహాత్మా సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానా రాష్ట్రానికి చెందిన నీలం విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డా అమరావతి పెనగంటి గారి పర్యవేక్షణలో " దివ్యా%శీ%గుల కోసం అనుకూల సాధనాలను అభివృద్ధి పరచడంలో కృత్రిమ మేధపాత్ర" అనే అంశంపై పి.హెచ్.డి. పరిశోధన చేశారు. దీనికి సంబంధించిన ఫైనల్ వైవా శనివారం జరిగింది. ఇది సఫలీకృతం అయినట్లు యూనివర్శిటీ వర్గాలు తెలిపాయి. వీరి పరిశోధన ద్వార ముఖ్యంగా ఆటిజం పిల్లల్లో కృత్రిమ మేధ ద్వారా పెరుగుదలని సులభతరం చేయొచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సతీష్ కి అభినందనలు తెలిపారు.

# భక్తి మార్గం తోనే శాంతి, సౌర భ్రాతృత్వం.

### ....మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు

మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 30 ప్రజా జ్యోతి



భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లో వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3000మందికి అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజం లో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం లో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి నీ అభినందించారు.మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# సాయి చరణ్ మోక్షధామ్ లో సోలార్ వెలుగులు



కాగజ్ నగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ):

కాగజ్‌నగర్ పట్టణంలోని సాయి చరణ్ మోక్షధామ్ అభివృద్ధి పథంలో మరో ముందడుగు వేసింది. ఈరోజు ఎస్‌పీ ఎం పేపర్ మిల్లు వారి ఆధ్వర్యంలో మోక్షధామ్ ప్రాంగణంలో 5 సోలార్ లైట్లు అమర్చడం జరిగింది. త్వరలో ఈ లైట్లను మిల్లు యాజమాన్యం ఘనంగా ప్రారంభించనున్నట్లు మోక్షధామ్ కమిటీ సభ్యులు తెలిపారు.ఇప్పటికే సిర్పూర్ పేపర్ మిల్ మేనేజ్‌మెంట్ మోక్షధామ్‌లో నీటి సౌకర్యాన్ని కల్పించి, అక్కడికి వచ్చే ప్రజలకు పెద్ద సహాయాన్ని అందించింది. ఇప్పుడు సోలార్ లైట్ల ఏర్పాటు వలన రాత్రివేళల్లో కూడా మోక్షధామ్ సందర్శకులకు భద్రతతో కూడిన సౌకర్యవంతమైన వాతావరణం లభించనుంది.స్థానికులు ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసిస్తూ, సమాజానికి తోడ్పాటుగా ముందుకు వస్తున్న ఎస్‌పీ ఎం పేపర్ మిల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కాగజ్ నగర్ టౌన్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి ):

కాగజ్‌నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో %ు+జుజీూజ% కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం, పాత పెన్షన్ సాధన పోరాట సభకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా %ు+జుజీూజ% జిల్లా కోచైర్మన్లు జయదేవ్ అబ్రహం, ఎ శ్రీనివాసరావు, వి శాంతికుమారి గార్లు మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ కోరుతూ ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యవేదిక (టి.జి.ఈ.జే.ఏ.సీ.) ఇచ్చిన పిలుపు మేరకు సెప్టెంబర్ 1న కుమురం భీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం 1గం. కు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిరసన కార్యక్రమం మరియు ఆర్‌టిసి కళాభవన్, హైదరాబాద్‌లో 3గం. లకు పెన్షన్ సాధన పోరాట సభకు ఎక్కువ మంది ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని, ఎన్నికల మెనిఫెస్టోలో సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన వారే అధికారంలో ఉన్నారు

# శ్రీశ్రీశ్రీ సద్గురు పులాజి బాబా ప్రవచనాలు ధ్యాన బోధనలు ఎంతో గొప్పవి

### బాబా బోధనలు రాబోయే తరాలకు అందించాలి

### ఎంపీ గొడం నగేష్, కలెక్టర్ వెంకటేష్ దొత్రే వక్తలు


జైనూర్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)

శ్రీశ్రీశ్రీ సద్గురు పరమహంస పులాజి బాబా చూపిన ఆధ్యాత్మిక ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవని ఆయన స్ఫూర్తితో చూపిన మార్గంతో ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గొడం నగేష్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని పట్నాపూర్ లో గల సిద్ధేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన శ్రీ శ్రీ సద్గురు పూలాజి బాబా 101 వ జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీ తోపాటు జిల్లా కలెక్టర్ ఎస్పీ ప్రజాప్రతినిధులు నాయకులు ఉద్యోగులు భక్తులు ప్రజలు పాల్గొని పులాజి బాబా సమాధి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ బాబా చూపిన మార్గంలో తాను 1994 నుండి రాజకీయాల్లో వచ్చినప్పటికీ సద్గురు పులాజి బాబా ఆధ్యాత్మిక ధ్యాన బోధనలు చూస్తున్నారని ఆయన తెలంగాణ రాష్ట్రంలో కాకుండా మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల్లో ఆయన ప్రవచనాలు బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని అన్నారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపై చర్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయులని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే మాట్లాడుతూ పులాజి బాబా మన జీవితాల్లో మార్పు రావాలని చేసిన ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఆ మహనీయులు



బోధించిన బోధనలు రాబోయే తరం వారికందే విధంగా ప్రతి భక్తుడు కృషి చేయాలని ఆయన చూపిన ఆధ్యాత్మిక శాంతి మార్గంలో నడవాలని అన్నారు. పులాజి బాబా మానవసేవయే మాధవసేవగా కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మనిషి పని చేసుకుంటూ పోతే అనుకున్న పనులు అవుతాయని ఒక మంచి మార్గంతో నడవాలని కలెక్టర్ కోరారు. ఆలయ కమిటీ సభ్యులు సూచన మేరకు ఎంపీ నగేష్ తో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి సమస్త అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు పులాజి బాబా తపన్ చేసిన దామాజీ లోయకు రోడ్డుతో పాటు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# కాగజ్‌నగర్‌లో వందే భారత్ ట్రైన్ ఆల్టింగ్



కాగజ్ నగర్ రూరల్: ఆగష్టు 30 (ప్రజా జ్యోతి)

కాగజ్ నగర్ ప్రజలకు సంతోషకరమైన శుభవార్త. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ఆల్టింగ్ కల్పిస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. దీంతో స్థానిక ప్రయాణికులకు హైదరాబాద్ %-% కాగజ్‌నగర్ మధ్య ప్రయాణం మరింత సులభతరమైంది. ఈ నిర్ణయం సాధ్యమైనందుకు స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గారు కృషి చేసి, ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, రైల్వే శాఖాధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేరడంతో కాగజ్‌నగర్, మంచిర్యాల ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వందే భారత్ ట్రైన్ ఆల్టింగ్‌తో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు పెద్దఎత్తున ప్రయోజనం కలగనుంది.

# లోక్ అదాలత్ లో సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలి.



ఃజూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయి కిరణ్.

లక్షెట్టిపేట, ఆగష్టు 30(ప్రజాజ్యోతి): లోక్ అదాలత్ లో సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ అన్నారు. వచ్చే నెల13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో రాజీకి అనుకూలమైన కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు తగినంత కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సమయంతో పాటు ఆర్థికంగా కూడా కలిసి వస్తుందని అంతే కాకుండా పెండింగ్ కేసులకు పరిష్కారం దొరుకుంతుందని అవగాహన కల్పించారు. న్యాయస్థానం పరిధిలోని కేసుల సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలని న్యాయమూర్తి కోరారు.

# మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళా.

లక్షెట్టిపేట ఆగష్టు 30(ప్రజాజ్యోతి):
స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లక్షెట్టిపేట లో మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళా శనివారం నిర్వహించబడినది అని మండల విద్యాధికారి శైలజ తెలియజేశారు. ఈ మేళాలో లక్షేటిపేట్ మండలంలో ని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు వారి వారి విషయాలు తెలుగు, ఆంగ్లం, గణితం, ఈ వి ఎస్ లకు సంబంధించి బోధనా అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడం జరిగినది. వీటిలో ఉత్తమ 10 టి. ఎల్. ఎం లను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వామనమూర్తి, యశోదర, పర్వీన్ సుల్తానా మరియు సి.ఆర్.పి లు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో తొలిసారి గిరిజన వర్గానికి డైరెక్టర్ గ గౌరవం

జైపూర్ :ఆగష్టు 30 (ప్రజా జ్యోతి)



సింగరేణి సంస్థ 139 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గిరిజన వర్గానికి డైరెక్టర్ పదవి లభించింది. ఎస్.టి. కొయ కమ్యూనిటీకి చెందిన ఎం. తిరుమలరావు డైరెక్టర్(ఈ ఎం) గా నియమితుల య్యారు.సింగరేణి కంపెనీ 50 శాతం పైగా కార్యకలాపాలు గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్నప్పటికీ, ఇంతవరకు గిరిజనులకు డైరెక్టర్ స్థాయిలో అవకాశం లభించకపోవడం గమనార్హం. ఈ నియామకంతో గిరిజన ఉద్యోగుల్లో గర్వభావన నెలకొంది.గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధారావత్ పంతుల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక నియామకానికి సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. గిరిజన ఉద్యోగుల అభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుంది” అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి సీఎండీ ఎన్. బలరాం ఈ నియామకానికి సహకరించిన వారిగా ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయం సింగరేణి గిరిజన ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం నింపుతుందని సంఘం నాయకులు పేర్కొన్నారు.

# బాధితుల ఫిర్యాదుల స్వీకరణ బాధ్యత మనదే.

ఃమంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్.

లక్షెట్టిపేట ఆగష్టు 30(ప్రజాజ్యోతి): బాధితులు, ప్రజలు అందించే ఫిర్యాదుల పై అధికారులు తక్షణమే స్పందించాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీస్ అధికారులను సూచించారు. శనివారం పట్టణంలోని పోలీస్ అధికారులు పూలమొక్కలను డీసీపీకి అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి ఎ.భాస్కర్ మాట్లాడుతూ.... పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించినవి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను




పరిశీలించి సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని తెలిపారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సిఐ రమణ మూర్తి , ఎస్.ఐ సురేష్ పాల్గోన్నారు.

# సింగరేణి పూర్తిగా రాజకీయ వాసనలో కూరుకుపోయింది

## కవితను గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటాము

## సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ , హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్‌అహ్మద్

## శ్రీరాంపూర్ లో ప్రారంభం అయిన హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలు

మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

సింగరేణి పూర్తిగా రాజకీయ వాసనలో కూరుకుపోయిందని .స్వయం ప్రతి పత్తి ఉన్న సింగరేణి సంస్థ రాజకీయ వేత్తల చేతుల్లోకి మారిందని అన్నారు . జనరల్ మజ్దూర్ నుంచి జనరల్ మేనేజర్ వరకు, డైరెక్టర్ ల స్థాయి వరకు కూడా మారిందని, సంస్థలో అవినీతి పెరిగి పోయిందని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ ( హెచ్ఎంఎస్) జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ అన్నారు .సింగరేణి లో ఉన్న విజిలెన్స్ వ్యవస్థ నామ మాత్రంగా మారిందని అన్నారు .ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యమాలు చేయడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ ( హెచ్ఎంఎస్) ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలు శనివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లో ప్రారంభం అయ్యాయి .రెండు రోజులపాటు అనగా ఆదివారం కూడా ద్వైపాక్షిక రాష్ట్ర మహాసభలు ఇక్కడ జరుగనున్నాయి .ముందుగా సమావేశం ఆవరణలో యూనియన్ జండాను రియాజ్‌అహ్మద్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ రియాజ్‌అహ్మద్ మాట్లాడుతూ, కవితను హెచ్ఎంఎస్ అనుబంధ యూనియన్ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కు గౌరవాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు రియాజ్‌అహ్మద్ ప్రకటించారు. సింగరేణి మైనర్స్ అండ్ ఇంజ నీరింగ్ వర్కర్స్ యూనియన్ హెచ్ఎంఎస్ ద్వైపాక్షిక 26వ రాష్ట్ర మహాసభలను ఈనెల 30 31 తేదీల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ కాలనీలో గల సింగరేణి గోదావరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడానికి యూనియన్ సింగరేణి వ్యాప్తంగా ప్రచారాన్ని ప్రారంభించి నేడు నిర్వహిస్తోంది . సింగరేణి వ్యాప్తంగా ఉన్న యూనియన్ నాయకులు,కార్యకర్తలు రాష్ట్ర మహాసభలకు హాజరైయ్యారు .మొదటి రోజు నేడు యూనియన్ లో వైస్ ప్రెసెంట్ , సెక్రటరీ తదితర పదవులలో ఉన్నవారితో సమావేశం జరిగింది.సింగరేణి లో ఉన్న పలు సమస్యలపై చర్చించారు .ఆదివారం జరుగనున్న ముఖ్య సమావేశమైన ప్రతినిధుల సభను విజయవంత చేయడం కోసం , అలాగే తీర్మానం చేయనున్న అంశాలపై విపులంగా చెర్చించి “ఎజండా “ ను తయారు చేసినట్లు జనరల్ సెక్రటరీ రియాజ్‌అహ్మద్ తెలిపారు . డిపెండంట్ ఎంప్లాయిమెంట్ పాత స్కీం అమలు,కార్మికులకు హౌసింగ్ బోర్డు స్కీం ,లాభాల వాటా , సెప్టెంబర్ 20-23 మధ్య సమావేశంలో దీపావళికి ప్రతి సారి ఇచ్చే పిఎల్ఆర్ బోనస్ ను ఎంతమేరకు అడగాలనే విషయం పై ,రాబోయే 12 వ వెజ్ బోర్డ్ లో పెట్టవలసిన అంశాలపై చర్చించి తీర్మానం చ్వేస్తామని తెలిపారు . సమస్యలపై తమతో పాటు కలసి వచ్చే ఇతర విప్లవ కార్మిక సంఘాల మద్దత్తు ను కూడా కోరతామని అన్నారు .రాజకీయ పార్టీలకు తోక లాగా ఉన్న కార్మిక్ సంఘాలు అవసరం కేదని అన్నారు .ఇలాంటి సంఘాలతో సింగరేణి లో రాజకీయ ఒత్తిడి పెరిగిందని , ఎంఎల్సి కవిత సెప్టెంబర్ 2 తర్వాత దేశానికి తెరిగి వస్తారని అయినా రేపు (ఆదివారం ) యూనియన్ ప్రతినిధుల సభలో ఏకా గ్రీవంగా తీర్మానం చేసి చేసి హెచ్ఎంఎస్ అనుబంధ సంఘం అయిన సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ ( హెచ్ఎంఎస్) కు గౌరవాధ్యక్షురాలిగా కవితను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని స్పష్టత ఇచ్చారు .




# విజయ భారతి నిరుపేదలకు అందించిన సేవలు మరువలేని వి

**జగిత్యాల జిల్లా డిఆర్డిఓర ఘువరన్**

**పదవీ విరమణ చేసిన జగిత్యా ల జిల్లా సర్ డిస్టిక్ ప్రాజెక్టు మే నేజర్ విజయ భారతిని సన్మా నించిన ఉద్యోగులు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)**

జగిత్యాల జిల్లా డీఆర్డీఓ సెర్ప్ కార్యాలయంలో ఐబి ఫైనాన్స్ డిజేబుల్ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజ ర్ గా విధులు నిర్వహిస్తూ శని వారం పదవీ విరమణ పొందిన విజయ భారతి నిరుపేదలకు గత 25 సంవత్సరాల నుంచి అందించిన సేవలు మరువలేవ ని జగిత్యాల జిల్లా డి ఆర్ డి ఓ రఘువరన్, ఎపిడి సునీత కొనియాడారు. పిడి డిఆర్డిఓ రఘునందన్ మాట్లాడుతూ అత్యధిక వెనుకబడినటువంటి ఏజెన్సీ జిల్లా అయినా ఆదిలా బాద్ జిల్లాలో 2001 లో సీసీగా ఉద్యోగంలో చేరి ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలో పూర్తి గిరిజన మండలాలైన బజార్ హత్నూ ర్. నేరడిగొండ మండలాలలో ఈపీఎం గా విధులు నిర్వహి స్తున్న తరుణంలో ఆదివాసి గిరిజన మహిళలకు సెర్ప్ ద్వా రా అమలవుతున్న అన్ని పథ కాలను మారుమూల గ్రామాల వరకు అందించి శభాష్ గా అ నిపించుకున్నారు. అంచెలంచె లుగా ఎదుగుతూ డిస్టిక్ ప్రాజె క్టు మేనేజర్ ములుగు జిల్లాలో ఫైనాన్స్ డిపిఎంగా విధులు ని







ర్వహించి అక్కడి నుంచి జగి త్యాల జిల్లా డిపిఎంగా వదిలి పై వచ్చారు. డిజేబుల్ ఐ బి ఫైనాన్స్ డిపిఎంగా నీతి నిజా యితీగా పారదర్శకంగా విధు లు నిర్వహించి మంచి వన్నె తెచ్చిందని పలువురు ఏపీడి పిఎం లు కొనియాడారు. తమ తో ఒక కుటుంబం లాగా కలిసి ఉండే డిపిఎం విజయ భారతి పదవి విరమణ వెల్లపలువురు కన్నీటి పర్యాంతమయ్యారు. సుమారు 25 సంవత్సరాలు ఉ పాధ్యాయురాలుగా విధులు ని ర్వహించిన అనుభవంతో పే దరిక నిర్మూలన సంస్థలో కూ డా సీసీ స్థాయి నుంచి డిపిఎం స్థాయికి ఎదిగిన విజయభార తి గొప్ప మానవతావాది అని, ఆమె ప్రాజెక్టుకు అందించిన సే వలు చిరస్మరణీయమని అ న్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవి ఫంక్షన్ హాల్ లో పలువురు డిపిఎంలు ఏపీఎం లు సీసీలు కార్యాలయ సిబ్బంది ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి శాలువాల తో సన్మానం చేసి పదవీ విరమణ వీడుకోలు పలికారు. ఈ కార్య క్రమంలో డోంగరి నారాయణ దుర్గం నాగేశ్వరరావు. జాడి మ ల్లేష్, ఆదిలాబాద్ జిల్లా సీని యర్ డిపిఎంలు బిట్ల గంగన్న, హేమలత, లంకా సుగంధ, ర మాకాంత, ఆదిలాబాద్ జిల్లా ఉమ్మడి ఏపీఎంలు సంతోష్, మల్లేష్,శఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల్ అకౌం టెం ట్ జైతూ ఆఫీస్ బాయ్ తదిత రులు పాల్గొన్నారు.



# తప్పుల తడకగా ఓటరు జాబి తా

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆందోళన**

**ఇచ్చోడ, ఆగష్టు 30, (ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల సం దర్భంగా ఎన్నికల కమిషన్ రూ పొందించిన నూతన ఓటరు జాబితా పూర్తిగా తప్పుల తడ కగా ఉందని పలువురు రాజకీ య నాయకులు ఆందోళన వ్య క్తం చేశారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓట రు జాబితా పై రాజకీయ పార్టీ ల ప్రతినిధుల సమావేశం ఏ ర్పాటు చేశారు. గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ లలో ప్రదర్శించిన ఓటరు జాబి తా పూర్తిగా తప్పులు తడకగా ఉందని అనేక మంది యువకు ల ఓటర్లు గల్లంత య్యాయని, అనేకమంది ఓటర్లు ఒక వార్డు నుంచి ఇతర వార్డులోకి మా ర్చారని, అనేక తప్పులు కూడా దొర్లాయని, పేర్లు, ఫోటోలు వే రువేరుగా ఉన్నాయని ఆరోపిం చారు. మరణించిన వారి ఓట ర్లను ఇంతవరకు కూడా తొల గించలేకపోయారని, ఏళ్ల తర బడి ఆ జాబితాలోని వారి పే ర్లు ప్రత్యక్షమవుతూనే ఉన్నా యని



పేర్కొన్నారు. మండలం లో అన్ని గ్రామ పంచాయతీల లో ఉన్న ఓటరు జాబితాలను మళ్లీ సవరించి ప్రదర్శించాలని కోరారు. ముఖ్యంగా ఇచ్చోడ మండల కేంద్రంలో ఓటర్ జాబి తా పూర్తిగా తప్పులు తడకగా మారిందని పేర్కొన్నారు. అనేక పేర్లు జాబితా నుంచి గల్లంత య్యాయని చెప్పారు. ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాల ని కోరారు. ఒక వార్డులో ఉన్న ఓటర్లను మరొక వార్డులోకి మార్చారని, అనేకమంది ఓట ర్లు పేర్లు డబల్ గా నమోద య్యాయని వివరించారు.

# ఒడిశా నైనీ గని బొగ్గు రవాణా సౌకర్యాలపై సింగరేణి సంస్థ ఈడీ అండ్ సివిఓ బి. వెంకన్న, ఐఆర్టిఎస్, పర్యటన

**మంచిర్యాల, 30, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ ప్రధాన విజిలెన్స్ అధికారి బి. వెంకన్న, ఐఆర్టిఎస్ ఒడిశా రాష్ట్రంలోని పరజంగ్, కామాఖ్యానగర్ రైల్వే గూడ్స్ షెడ్లను సందర్శించారు. ఈ సందర్భంగా నైనీ బొగ్గు గని నుంచి రహదారి మార్గంలో బొగ్గు రవాణా జరుగుతున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు, రైల్వే లోడింగ్ సౌకర్యాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. రవాణా వ్యాపారులతో కూడా ఆయన చర్చలు జరిపి, బొగ్గు తరలింపు సౌలభ్యం కోసం అవసరమైన చర్యలను సూచించారు. తరువాత వెంకన్న, ఐఆర్టిఎస్, అంగుల్ జిల్లా కలెక్టర్ అబ్దాల్ ఎం. అక్తర్, ఐఎఎస్ ను కలిసి నైనీ మైన్ నుంచి గ్లోబల్ వాషరీ సైడింగ్ (45 కి.మీ.), పరజంగ్, కామాఖ్యానగర్ రైల్వే గూడ్స్ షెడ్ల (70 కి.మీ.) వరకు బొగ్గు రవాణా అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కోల్ రోడ్ కారిడార్ ద్వారా మైన్స్ నుంఛి రైల్వే సైడింగ్స్‌కు నిరంతర లారీ రవాణా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు. గ్రామాల మీదుగా వెళ్లే బొగ్గు ట్రక్కుల రాకపోకల కారణంగా స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాల సమయాలు మినహా ట్రాఫిక్ పరిమితులను సడలించే అంశాన్ని కూడా ఈ సమావేశంలో చర్చించారు. అంగుల్ పట్టణాన్ని, గ్రామాల అభివృద్ధిపై ఇప్పటికే మంజూరైన రోడ్డు పనులు, వాటి పురోగతిని కలెక్టర్ వివరించారు. అలాగే, మైనింగ్ ప్రాంతాల నుంఛి రైల్వే లోడింగ్ పాయింట్లకు ప్రత్యేక బొగ్గు రహదారులు నిర్మాణం జరుగుతున్నట్టు కూడా ఆయన వివరించారు. ఈ పర్యటన, సమావేశం ద్వారా నైనీ మైన్ నుంఛి బొగ్గు రవాణా మరింత సమర్థవంతంగా, సాఫీగా సాగేందుకు దోహదం కానుందని అధికారులు తెలిపారు.




# పూలాజీ బాబా ప్రవచనాలు ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకం

**పులాజి బాబా 101 వ జయంతి**

**ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగష్టు 30 ప్రజా జ్యోతి**

సద్గురు పూలాజీ బాబా ప్రవచనాలు, ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకమని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు కొమురం భీం జిల్లాలోని జైనూర్ మండల పాట్నాపూర్ గ్రామంలో గల సిద్దేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన పూలాజీ బాబా 101వ జయంతి వేడుకలకు కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, కిన్వాట్ నియోజకవర్గ శాసనసభ్యులు భీమ్ రావు కేరం, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులతో హాజరై ప్రత్యేక పూజలు చేశారు సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, ఇతర



రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు, బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలాజీ బాబా ప్రజల జీవితాలలో మార్పు రావాలని చేసిన ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయమని, మహనీయులు అందించిన బోధనలు ముందు తరాల వారికి అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రజలంతా ఆధ్యాత్మిక శాంతి మార్గంలో నడవాలని, మానవ సేవయే మాధవ సేవగా పులాజీ బాబా కృషి చేశారని తెలిపారు. ప్రతి మనిషి పని చేసుకుంటూ తాను అనుకున్న పనులు అవుతాయనే నమ్మకంతో సన్మార్గంలో నడవాలని తెలిపారు. పూలాజి బాబా తపస్సు చేసిన దామాజీ లోయకు రోడ్డుతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేస్తామని తెలిపారు. పూలాజీ బాబా జయంతి వేడుకలకు హాజరైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.